
## క్లుప్తంగా

### శిక్షణ పూర్తిచేసుకున్న ట్రైనీ ఐపీఎస్



**నాదెండ్ల:** నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌లో మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఐపీఎస్ జె. నిరంజన్ శుక్రవారం రిలీవ్ అయ్యారు. ఆయన్ను నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు, రూరల్ సీఐ సుబ్బానాయుడు, ఎస్‌ఐలు ఆర్.వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్, శివరామకృష్ణ సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో డీఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ, పోలీసుల విధి నిర్వహణ కత్తిమీద సాములాంటిదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారం పట్ల అంకితభావం ఉండాలన్నారు.

### లారీ ఢీకొని వ్యక్తి మృతి



**రొంపిచర్ల:** మండలంలోని సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుబ్బయ్యపాలెం గ్రామానికి చెందిన పేరం రాందాస్(55) మృతి చెందాడు. రాందాస్ రోడ్డు పక్కన నిలబడి ఉండగా అదే మార్గంలో వస్తున్న లారీ రాందాస్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాందాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు రాందాస్‌ను హుటాహుటినా నరసరావుపేట వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రొంపిచర్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రాందాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు రూరల్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెలలో ప్రారంభం కానున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ మణి తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, మిద్దెతోటల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం వంటి కోర్సులకు 8 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒకొక్క కోర్సుకు రూ.1500 చొప్పున ఫీజు చెల్లించి ఈనెల 20వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఆన్‌లైన్ సదుపాయం కంప్యూటర్, లేదా ఆండ్రాయిడ్ ఫోన్, ఐపాడ్ వంటివి కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను కానీ 9441355595, 7036689346, 8096085560 సెల్ నంబర్లను ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఏడు గంటలలోపు మాత్రమే సంప్రదించాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లా అరెస్టు అన్యాయం

**నరసరావుపేట:** వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు అరెస్టు అన్యాయం, అక్రమమని గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బ్రహ్మానాయుడిని హైదరాబాదు పోలీసులు అరెస్టు చేయటం అన్యాయం అన్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బొల్లా స్వయం కృషితో వ్యాపారం ప్రారంభించి తిరుమల, వల్లభ డెయిరీలు ఏర్పాటుచేసి పల్నాడు ప్రాంతంలో వందలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. తనకంటూ ఒక పేరు సంపాదించుకొని రాజకీయాల్లోకి ప్రవేశించి ఎమ్మెల్యేగా గెలిచి ఒక చరిత్ర సృష్టించిన బొల్లాను అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అతని కుటుంబ సభ్యులే తాము కొన్న భూమిలో అవకతవకలు ఉన్నాయంటూ ఫిర్యాదు చేస్తే బొల్లాపైనే కేసు నమోదుచేసి అరెస్టు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ రాష్ట్రానికి చెందిన వారి ప్రోద్బలంతోనే బొల్లా అరెస్టు జరిగిందని, త్వరలో అన్నీ వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ఖచ్చితంగా నిర్దోషిగా బయటకు వస్తాడని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని, అతని కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని వెల్లడించారు.



కాసు మహేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

**బొల్లా అరెస్టు అక్రమం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ... వేలాది మందికి ఉపాధి కల్పించిన వ్యక్తి లేని స్థలం కోసం పాకులాడే వ్యక్తి కాదన్నారు. ఎవరైతే ఫిర్యాదు ఇచ్చారో వారిపైనే కేసులు నమోదు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. బ్రహ్మానాయుడు అక్రమ అరెస్టు కోర్టు ద్వారానే తెల్చుకుంటామని అన్నారు.



డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్

**బాధితులను నిందితులుగా చిత్రీకరిస్తున్నారు**

**పిడుగురాళ్ల రూరల్:** బాధితులనే నిందితులుగా చిత్రీకరించి చంద్రబాబు ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ రీజనల్ కో ఆర్డినేటర్ పాలూరి అంజిరెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో భూమి కొనుగోలు వ్యవహారానికి సంబంధించి వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆయన అన్నారు. ఈ వ్యవహారంలో బ్రహ్మానాయుడికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బొల్లా రమేష్ రియల్ ఎస్టేట్ దళారుల మాటలు నమ్మి భూమి కొనుగోలు కోసం కేవలం అగ్రిమెంట్ మాత్రమే చేసుకున్నారని తెలిపారు. ఆ అగ్రిమెంట్ కూడా పూర్తిగా బొల్లా రమేష్ పేరుమీదనే ఉందని, ఎక్కడా బొల్లా బ్రహ్మానాయుడు పేరు లేదని ఆయన స్పష్టం చేశారు. భూములకు సంబంధించి అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారణ తర్వాతే కొనుగోలు చేయాలని రమేష్ నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో వెరిఫికేషన్ చేయించగా సంబంధించి జీవోలు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. భూమి యజమానులుగా చెప్పుకొన్న వ్యక్తులు, దళారులపై తాము కేసులు నమోదు చేశామన్నారు. మోసాలను బయట పెట్టిన బొల్లా రమేష్‌ను నిందితుడిగా చిత్రీకరించటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. డబ్బు సహాయం చేసిన బొల్లా బ్రహ్మానాయుడును కూడా దీనిలోకి లాగటం రాజకీయ కక్ష సాధింపేనని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని భుజాలపై మోస్తున్న కొన్ని కుల మీడియా సంస్థలు బ్రహ్మానాయుడు పేరుతో కథనాలను ప్రచురిస్తూ, లోపల మాత్రం మోసాన్ని ప్రస్తావించటం గమనార్హమన్నారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన బ్రహ్మానాయుడిపై ఇలాంటి అవాస్తవాలు ప్రచురించడం ఇకనైనా మానుకోవాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు, ప్రచారాలను నిలిపివేయాలని ఆయన కోరారు.



పాలూరి అంజిరెడ్డి

## బొల్లా ఎదుగుదల చూసి ఓర్వలేక అక్రమ కేసులు





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హఫీజ్ ఖాన్ తదితరులు

**కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్**

**వినుకొండ:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుపై టీడీపీ నాయకులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం మైనారిటీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు హఫీజ్‌ఖాన్ అన్నారు. వినుకొండలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లా బ్రహ్మానాయుడు హైదరాబాదులో ప్రభుత్వ భూమి కొనుగోలు చేశారని అక్రమంగా కేసులో ఇరికించి అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. తన సమీప బంధువు బొల్లా రమేష్ భూమి కొనుగోలు చేశారని, ఇంకా భూమి రిజిస్ట్రేషన్ కాలేదని, అగ్రిమెంట్ కోసం కొంత డబ్బు బొల్లా బ్యాంక్ ఖాతా నుంచి జమ చేశారని చెప్పారు. అసలు దోషులను వదలిపెట్టి కావాలనే రాజకీయ కుట్రతో బొల్లాను అరెస్ట్ చేశారన్నారు. వినుకొండ అభివృద్ధికి బొల్లా చేసిన కృషి ప్రజలందరికీ తెలుసన్నారు. ఆయనకు, ఆయన కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుదని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో అంతా మంచే జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు పి.ఎస్‌ఖాన్, ఖాదర్‌బాషా, అమీర్, రఫీ, జహంగీర్, మస్తాన్, యాసిన్, జమీర్, ఫక్రుద్దీన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఎమ్మెల్యే కుమారుడిని అరెస్టు చేయాలి

**కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ**

**నరసరావుపేట:** మాచర్ల మోహనరావుపై దాడి చేయించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కుమారుడు మహేంద్రనాథ్, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని సిద్దార్థ కాలనీలో షుమారు 300 చేనేత కార్మికుల కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. వారు హక్కుగా పొందిన 1-86 సెంట్లు భూమిలో చేనేత శిక్షణ కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నారన్నారు. భవన నిర్మాణ స్థలంపై కన్నేసిన ఎమ్మెల్యే కుమారుడు ఇటీవల తన అనుచరులతో వచ్చి చేనేత శిక్షణ కేంద్రాన్ని కూల్చి వేశాడనీ, ఈ విషయంపై చేనేత జనసభ నాయకులు మోహన్‌రావు మరికొందరు పెద్దలు, కాలనీ వాసులు స్థానిక న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు కోర్టు సిబ్బంది, రెవెన్యూ అధికారులు వివాద స్థలం పరిశీలనకు వస్తున్న సందర్భంలో మోహనరావుతోపాటు పెద్దలు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కుమారుడు, అతని అనుచరులు మక్కెన నెహెమియా, కొర్నేలు, ఏసోబు, కట్టా శ్రీనివాసరావు, ఎరిచర్ల నవీన్, సుమతిలను ప్రోత్సహించి మోహనరావుపై హత్యాయత్నానికి ఉసిగొల్పాడన్నారు. మహేంద్రనాథ్ అనుచరుల దాడిలో మోహనరావు తలపై బలమైన గాయమైందన్నారు. ఎమ్మెల్యే కుమారుడు తన తండ్రి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బాధితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు క్రింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఒత్తిడి చేయడం దుర్మార్గమన్నారు. మహేంద్రనాథ్ భూ కబ్జాలను కట్టడి చేయడంతో పాటు వాళ్ళు కూల్చి వేసిన చేనేత శిక్షణా కేంద్రాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ విధులు సమర్థంగా నిర్వహించాలి

**బాపట్లటౌన్:** ట్రాఫిక్ విధులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లాలోని ట్రాఫిక్ పోలీసులతో శనివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ట్రాఫిక్ సిబ్బందికి ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక కిట్లు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ సిబ్బంది కీలకమన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం తగ్గింపే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల సంభవించే ప్రతి ఒక్క మరణం ఆ వ్యక్తితో ముగిసిపోదు, ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ప్రత్యేక టోపీ, కళ్లకు కూలింగ్ గ్లాసెస్, ధూళి నుంచి రక్షణకు మాస్కులు, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశామన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 'శిరో రక్ష – ప్రాణ రక్ష' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ విధుల్లో ఉండే ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ సీహెచ్.చంద్రమౌళి, ఎస్‌బీ-2 ఇన్‌స్పెక్టర్‌ఎం.రాంబాబు, బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ బాలనాగిరెడ్డి, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలు



క్రీడాజ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

- 16 జిల్లాల నుంచి బాలబాలికలు హాజరు
- నేటితో ముగియనున్న పోటీలు

**సత్తెనపల్లి:** సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11వ రాష్ట్ర స్థాయి అండర్-18 బాల,బాలికల రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. పోటీలను సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ శనివారం ప్రారంభించారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల నుంచి బాల, బాలికల జట్లు హాజరయ్యాయి. ఇండియన్ రగ్బీ క్రీడాకారిణి యన్.యస్. అక్షయ పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి బి.రామాంజనేయులు, పల్నాడు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈ.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.డానియల్, పీడీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

**బాలుర విభాగంలో ...**

అనకాపల్లి జిల్లాపై శ్రీకాకుళం జిల్లా 25-0 పాయింట్లతో గెలిచింది. ప్రకాశం- గుంటూరు మ్యాచ్ డ్రాతో ముగిసింది. కర్నూలుపై చిత్తూరు 10-5 పాయింట్లు, మార్కాపురం జిల్లాపై వైఎస్సార్ కడప జిల్లా 15-5 పాయింట్లు, ఈస్ట్ గోదావరి జిల్లాపై విశాఖపట్నం జిల్లా 10-0 పాయింట్లు, ప్రకాశం జిల్లాపై శ్రీకాకుళం జిల్లా 5-0 పాయింట్లు, అనకాపల్లి జిల్లాపై గుంటూరు జిల్లా 10-0 పాయింట్లు, మార్కాపురం జిల్లాపై చిత్తూరు జిల్లా 10-0 పాయింట్లు, కృష్ణా జిల్లాపై నెల్లూరు 15-0 పాయింట్లు, విశాఖపట్నం జిల్లాపై ఆతిథ్య పల్నాడు జిల్లా 5-0 పాయింట్లు, అనకాపల్లిపై ప్రకాశం జిల్లా 25-5 పాయింట్ల తేడాతో గెలుపొందాయి.

**బాలికల విభాగంలో....**

చిత్తూరు జిల్లాపై గుంటూరు జిల్లా 15-10 పాయింట్లు, నంద్యాల జిల్లాపై శ్రీకాకుళం జిల్లా 20-0 పాయింట్లు, శ్రీసత్యసాయిజిల్లాపై విశాఖపట్నం జిల్లా 20-0 పాయింట్లు, మార్కాపురం జిల్లాపై వైఎస్సార్ కడప జిల్లా 10-0 పాయింట్లు, ప్రకాశం జిల్లా పైన ఈస్ట్ గోదావరి జిల్లా 26- 0 పాయింట్లు, నెల్లూరు జిల్లాపై అనకాపల్లి జిల్లా 20-0 తేడాతో విజయం సాధించాయి.

## ఆహార భద్రతపై అవగాహన అవసరం





**గుంటూరు లీగల్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, నాలుగో అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) సి.రమణా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాలను నివారించటం, మనం తినే ఆహారం ఎటువంటి కలుషితం కాకుండా సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆహారం విషయంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ పి.ఆర్. రాజీవ్ మాట్లాడుతూ ఆహారపు అలవాట్ల వలన మన దైనందిన జీవితంలో ఎలాంటి మార్పులు వివరించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆవరణలో ఫుడ్ స్టాల్‌ను ప్రారంభించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.నరసింహుడు, గవర్నమెంట్ ప్లీడర్ ఎం.సురేష్ బాబు, సి.డబ్ల్యూ.సి. శాఖ శ్రీవాణి, డిస్ట్రిక్ట్ సప్లయి ఆఫీసర్ కోమలి పద్మ పాల్గొన్నారు.








## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. సుందర్ శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.87902 86199, ఎక్విప్‌మెంట్ తనిఖీ కొరకు : 98496 36969

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6 (2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ శ్రీ కృష్ణ హోటల్స్ & రెస్టారెంట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1. శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి, భర్త: తాళ్ళ రాజ శేఖర రెడ్డి, 2. తాళ్ళ రజనీ దేవి, భర్త: సుబ్బారెడ్డి, షాప్ నెం.జీఎఫ్-8, క్రింది అంతస్తు, వీఎమ్ఆర్‌డీఏ రామ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530002. 2. శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి, భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, డి.నెం.76-8/1-12/55బి, టెలిఫోన్ కాలనీ, భవానీపురం, పార్క్ దగ్గర, విజయవాడ అర్బన్, కామకోటి నగర్, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. వేరొక చిరునామా: శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి, భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. 3. తాళ్ళ రజనీ దేవి, భర్త : లేటు సుబ్బారెడ్డి, డి.నెం.11-6-9/22, రామిరెడ్డి పేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. వేరొక చిరునామా: తాళ్ళ రజనీ దేవి, భర్త : లేటు సుబ్బారెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. డిమాండ్ నోటీసు తేదీ: 04-04-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.29.03.2025 నాటికి రూ.42,14,020/- + తేది.30.03.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

చరాస్తుల వివరములు:

1. 35 KVA DG set with GI 3 PH LS supply of 35 KVA integral type Diesel Power Generating Set of "Ashok Leyland" make water cooled engine model AL2CTIDGI Coupled.

రిజర్వు ధర : రూ.1,58,000/- ధరావత్తు : రూ.15,800/- బిడ్ పెంపుదల : రూ.5,000/-

2. ACLB-450 Centrifugal blower 3HP 4P 3Ph Make: Almonard, CCTV Cameras with other accessoris, HFW127MS41C Voltas 40/80 FSS Water cooler-SPC, O General 3TR Split A/C, O General 2TR 5Star Split A/C

రిజర్వు ధర : రూ.80,000/- ధరావత్తు : రూ.8,000/- బిడ్ పెంపుదల : రూ.5,000/-

3. SS Commercial Kitchen Equipment and all Kutlery items

రిజర్వు ధర : రూ.2,62,000/- ధరావత్తు : రూ.26,200/- బిడ్ పెంపుదల : రూ.5,000/-

ఇ-వేలం తేదీ : 09-07-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఎక్విప్‌మెంట్ తనిఖీ తేది మరియు సమయం: తేది:08-06-2026 నుండి 08-07-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

*గమనిక :* ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

*గమనిక -2 :* ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:06-06-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## మూడు గంటల్లో బైక్ రికవరీ

దొంగ అరెస్ట్



**తెనాలిరూరల్:** బైక్ చోరీ కేసును పోలీసులు మూడు గంటల్లోనే ఛేదించారు. కొల్లిపర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలను రూరల్ సీఐ నాయబ్ రసూల్ శనివారం వెల్లడించారు. కొల్లిపరకు చెందిన మల్లోలు రాజేష్ తన బైక్(ఏపీ39ఏపీ0372)ను ఈ నెల 4వ తేదీ రాత్రి కొల్లిపర విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పార్కింగ్ చేశాడు. బైక్ అపహరణకు గురైంది. ఈ విషయాన్ని శనివారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ ఎన్సీ ప్రసాద్ కేసు నమోదు చేశారు. 'ఆర్టీజీఎస్ ఏఐ సీసీటీవీ 360'సాంకేతికతను వినియోగించి అపహరణకు గురైన బైక్ గుంటూరు నాజ్ సెంటరులో సంచరిస్తున్నట్టు గుర్తించారు. బైక్ కదలికలను గమనిస్తూ నిందితుడిని కొల్లిపరకే చెందిన పిల్లి శ్రీనుగా గుర్తించారు. నిఘా ఉంచి నిందితుడిని తూములూరు అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని బైక్‌ను స్వాధీనపర్చుకున్నారు. సకాలంలో స్పందించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అపహరణకు గురైన బైకును కనిపెట్టి, బైకు దొంగను అరెస్ట్ చేసిన కొల్లిపర ఎస్‌ఐ ఎన్సీ ప్రసాద్, ఏఎస్‌ఐ ప్రసాదరావు, కానిస్టేబుళ్లు కూర్మారావు, విజయ్, సీఐ నాయబ్ రసూల్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.


## సాక్షి సండే క్లాసిఫైడ్స్

### EDUCATION

**PARAMEDICAL**

■ 2026-2027 విద్యా సంవత్సరము నకు DMLT Course, DMRT, DOA, D.Anaes, D.Dialysis, Inter, MLT, MPHW (F) కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి . తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ ✆ 98482 42880 [B-134]

### REAL ESTATE

■ గుంటూరు సిటి, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైన ప్లాట్స్ అ/కొ॥ సంప్రః జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739 [G-489]

**FLAT FOR SALE**

■ Fully Furnished 2BHK Flat for Sale in Nallapadu. Ready to Occupy, No GST, For details: Contact: 9553588834 [G-450]

**HOUSE FOR SALE**

■ పాత గుంటూరు ఏరియాలో నాలుగు అంతస్తుల బిల్డింగు అమ్మకానికి కలదు. నెలకు 50 వేలు అద్దె వచ్చును. డైరెక్ట్ పార్టీ సంప్ర నో బ్రోకర్స్. ఫోన్: 7893354446, 9848145656 [G-111]

**LAND FOR SALE**

■ చివరి అవకాశం: తెనాలిలోని అంగలకుదురు గ్రామం డైరెక్ట్ ఓనర్స్ సేల్ 4 సెంట్లు 15 లక్షలు మాత్రమే. సంప్ర: 83413 04126 [G-129]

■ గుంటూరు-మంగళగిరి రోడ్, ఒమెగా కిమ్స్ శిఖర హస్పిటల్స్ దగ్గర్లో టెలిఫోన్ కాలనీలో 650చ॥గ॥ స్థలం అమ్మకము. గజం:26,000/-✆99493 99632 [G-802627]

■ బాపట్ల బైపాస్ రోడ్డుకి దగ్గరలో 52 సెంట్ల స్థలం అమ్మబడును. సెంట్ ఒక లక్ష రూపాయలు స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ :9885234290, 7842666538 [G-802634]

**OLD BUILDING**

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥9703290782, 9700442419 [G-454]

**PLOT FOR SALE**

■ గుంటూరు రీజనల్ నల్లపాడు డివిజన్ పొత్తూరు గ్రామం నందు అభినందన ప్లాట్స్ హద్దు మధ్య గల 128 చదరపు గజాలు తూర్పు ఫేసింగ్ డైరెక్ట్ పార్టీ సంప్ర: 7780324011, 9885881430 [G-113]

■ బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామం పోలీసు స్టేషన్ దగ్గర NTR విగ్రహం ప్రక్కన ఉన్న స్థలం నివేశన స్థలంకు అనుకూలంగా చిన్న ప్లాట్స్‌గా చేయబడినవి. ఈ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ఆసక్తి గలవారు ITI ప్రిన్సిపాల్ గారిని (98668 94117) లేదా మాథ్సిస్ ఇంజనీర్ B.R. శాస్త్రి (91547 45680) ను సంప్రదించండి. [G-790980]

■ గుంటూరు చుట్టుగుంటసెంటర్ దగ్గర KVP కాలనీలో 350 చ॥గ॥ స్థలం బిల్డర్స్‌కు డెవలప్‌మెంట్ కొరకు ఇవ్వబడును. సంప్ర॥✆7989150411 [G-779441]

■ తెనాలి సిద్ధార్థకాలనీలో ఇళ్ల మధ్యలో కాంపౌండ్ వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥గ॥ స్థలం అమ్మబడును. ఫోన్ : 98491 43309, 77805 98846 [V- 2971]

**TO-LET**

■ గుంటూరు RTC బస్టాండ్ ఎదురు మెయిన్ రోడ్డు నందు రన్నింగ్‌లో ఉన్న గోల్డెన్ ప్లాజా లాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 7661962943, 8341130758 [G-88]

**TO-LET COMMERCIAL**

■ తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో 1St ఫ్లోర్, 2100 Sft, (పాత బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్) బ్యాంక్ / ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర 9966170180 [G-802643]

■ గుంటూరు పేరేచర్ల బైపాస్ రోడ్ వద్ద 42,000 చదరపు అడుగులు ఉన్న గోడౌన్ అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. ✆ 99498 24222 [G-779364]

### WANTED

■ ఇంటి వద్ద నుంచే పార్ట్ టైమ్ జాబ్. అ:10th-PG రోజుకు 2-4గం॥ వర్క్. జీ: 20K ఆపై. వయస్సు: 25-75సం॥ కల వారికి అవకాశం. సంప్ర॥ 9652883800 [G-802968]

■ గుంటూరులోని మేఘన ఎడ్యుకేషన్ సర్వీసెస్ నందు జాబ్ చేయుటకు స్త్రీ/పురుషులు టెలికాలర్స్ కావలెను. అ:10th, ఇంటర్. T:9:30 AM - 6PM ✆8019502024, 6302459002 [G-802644]

■ Wanted Lady Teachers with B.Ed. Mighty E.M. School, Cobald pet, 2nd line Main Road. ✆9573426908, 9948597670 [G-802967]

■ Wanted Teachers 6th-10th classes. One town local Teachers. Cont: Viswa Janani High School, 6/1 Indra colony, Sasngadi gunta, Guntur✆8555893767 [G-802966]

■ Wanted Maths, English, Hindi, Social & Science, B.Ed experienced Lady Teachers. Call : 9618203117, 9177824333 Between 9AM-5PM [G-802970]

■ గుంటూరులో శుభం రెసిడెన్సీ లాడ్జిలో (కృష్ణమహల్ థియేటర్ ఎదురు) రిసెప్షన్ మేనేజర్ కావలెను. లోకల్‌వారు & జంట్స్ మాత్రమే, జీతం:13000/- ✆ 7794946666 [G-488]

■ Required teachers for subjects Maths, Social & 2nd class Mother teacher. for a School in GNT ✆ 80969 70673 [G-1690]

■ Kanna Schools, Guntur Require Qualified Teachers and Mother Teachers Send Resume through Whatsapp ✆ 92487 52265 [G-98]

■ గుంటూరు ల్యాబ్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & ల్యాబ్ టెక్నీషియన్ వెంటనే కావలెను. సంప్రదించండి 9398938071, 7075223344 [SCA 26013062]

■ గుంటూరు, రాజేంద్రనగర్ 2వలైను, మెయిన్ రోడ్డులో గల స్వప్న లేడీస్ టైలరింగ్ నందు స్టిచ్చింగ్ వర్కర్స్ కావలెను.సంప్ర॥ 9652550906 [G-264]

■ ప్రముఖ విద్యాసంస్థ నందు పని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్, కం లేడి టెలికాలర్ కావలెను. మంచిజీతం, బ్రాడీపేట, 2/11 గుంటూరు. ఫోన్: 8008145999 [G-802962]

■ గుంటూరుసిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్ అయిన విశ్రాంతఉద్యోగులు, గృహిణులు కావలెను. ఆకర్షణీయమైనజీతం, PF & ఫారిన్ ట్రిప్స్ కలవు. T. లక్ష్మణమూర్తి రిటైర్డ్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ఇంజనీర్.సంప్ర ॥✆6304796450 [G-802640]

■ గుంటూరు, అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మా-డి, న్యూట్రిషన్ చదివినవారు కావలెను. ✆ 95733 99265 [G-96]

■ ప్రముఖ బేకరి నందు పనిచేయుటకు పూర్తి అనుభవం కలిగిన (Production and Supervisers) అభ్యర్థులు ఈ నెల 12, 13, 14 తేదిలలో కుబేర టవర్స్, షాపు నెం - 5, 3వ అంతస్తు, 15/1 అరండల్‌పేట, గుంటూరు సిటీ, సెల్: 9704995238 నందు సంప్రదించగలరు. [G-474]

■ గుంటూరు & విజయవాడలో క్రొత్తగా ఓపెన్ చేయబోతున్న కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్,డేటాఎంట్రీఆపరేటర్, రిసెప్షనిస్ట్ కావలెను✆9676778716, 8555909445 [G-802965]

■ కేర్ టేకర్స్ M/F, నర్సులు కావలెను. వృద్ధులను, పేషంట్లని వారి ఇంటివద్దనే ఉండి చూసుకొనుటకు విజయవాడలో. జీ : Upto 25K ✆ 91608 35559, 99121 15559 [G-100]

■ Wanted M.Sc Statics to work a reputed company at Guntur. Minimum 1 to 2year experience in Tally. Contact : 9133399257 [G-87]

■ తాడేపల్లి, కుంచనపల్లి, రేవేంద్రపాడు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ 12 వేలు శాలరీ అర్హత:టెన్త్ ,45 సం॥ లోపు సంప్ర.✆ 8801497437 [B-137]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంటపనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి భోజనం ,జీ: 20K. Ph: 8977639662, 8977639663. [SCA26013040]

■ Hyd టిఫిన్ సెంటర్‌లో స్టాల్ & ప్యాకింగ్ బాయ్స్, Exp: సూపర్ వైజర్స్ & స్టాఫ్‌ను సప్లై చేసే ఏజెంట్లు కావలెను. జీ:18 వేలు+ భోజన వసతి కలదు. Ph: 7075620328 / 9959575024 [HA-821118]

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని పెన్సిల్స్,కొవ్వొత్తులు తయారుచేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. 9640729906. [SCA26013048]

**సాక్షి క్లాసిఫైడ్స్**

గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)

ప్రతి అదనపు లైను రూ॥100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

గుంటూరు 7075167663 7075167541

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.